# మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన






## కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు

**హయత్ నగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఇంగ్లిష్ విభాగం, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 23 తేదీ సోమవారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మెగా జాబ్ మేళా పోస్టర్ ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ అకడమిక్ ఇయర్ 2020 – 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్, బి ఏ, బీకాం, బిఎస్సి, బిబిఏవంటి కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని, ఇతర కళాశాలల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు అని వారు తెలిపారు. హెచ్ డిఎఫ్‌సి బ్యాంక్, విప్రో, పేటీఎం, రామోజీ ఫిల్మ్ సిటీ, ఎంబిఐ లైఫ్ ఇన్సూరెన్స్, ముత్తూట్ ఫినాన్స్, నవతా ట్రాన్స్ పోర్ట్ వంటి ప్రముఖ కంపెనీలు విద్యార్థుల కోసం ఎవిడెంట్ ఉన్నాయి. విద్యార్థులు వివిధ రకాల ఉద్యోగ అవకాశాలను అన్వేషించవచ్చు, రిక్రూటర్లతో మాట్లాడవచ్చు, తమ టాలెంట్ చూపించవచ్చు. అర్హులైన విద్యార్థులందరూ అప్‌డేటెడ్ రెస్యూమ్‌లతో పాల్గొని, విజయవంతమైన వృత్తి జీవితాన్ని మొదలు పెట్టాలని కోరుతూ, సంబంధిత సర్టిఫికెట్‌లతో డ్రైవ్‌కు హాజరు కావాలని వారు కోరారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఇందిర, డాక్టర్ డి. మక్లా, డా. ఎ. దుర్గ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు. 8309834393, 9959845076 రిజిస్ట్రేషన్‌లింక్:
https://docs.google.com/forms/d/e/1FAIpQLSevpa1n3gs2hzfb8lmZRzJW3gWBi_xgoiNxfTYSrQGXMOZaQ/viewform?uspRpublish-editor

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం



**కేశంపేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** నిరుపేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని సర్పంచ్ చేవెళ్ల శశిరేఖ యాదయ్య అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామంలో లబ్ధిదారు కోళ్ల అమృతకు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రొసీడింగ్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అనంతరం లబ్ధిదారు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేవెళ్ల నర్సింలు, రాఘవేందర్, నాయకులు సురేష్ శివానంద్, ప్రవీణ్, యాదయ్య పాల్గొన్నారు.

## ప్రింట్ మీడియా పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకం

- మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు
- మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ డైరీ అవిష్కరణ



**బోడుప్పల్ (జనంసాక్షి):** మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 డైరీని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఆయన నివాసంలో ఘనంగా అవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రింట్ మీడియా పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని, ఇలాంటి కార్యక్రమాలు సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు జన్న రాజు, క్లబ్ అధ్యక్షులు చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, సీనియర్ సభ్యులు ననుబోతు రాము యాదవ్, సంయుక్త కార్యదర్శి చిన్నం మధు, బైరెడ్డి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

## కాసులాబాద్ గ్రామంలో సర్పంచ్ కి అవమానం

**జిల్లేడు చౌదరి గూడా (జనంసాక్షి):** ఎమ్మెల్యే శంకరయ్య శనివారం నాడు జిల్లేడు చౌదరిగూడా మండలంలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా మండల పరిధిలో కాసులాబాద్ గ్రామానికి ఎమ్మెల్యే రావడంతో అక్కడ కాంగ్రెస్ నాయకులు పెక్సీలు ఏర్పాటు చేశారు. ఆ పెక్సీలో గ్రామ సర్పంచ్ కుమార్ నాయక్ ఫొటో వేయలేదని ఆవేదన వ్యక్తపరచారు. సర్పంచ్ కుమార్ ను వివరణ కోరగా తను ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారినని చిన్న చూపు చూస్తూ అవమానానికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అయినప్పటికీ కూడా ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్యే ముందు అవమానం జరగడం ఎస్టి సామాజిక వర్గలో చర్చనీ అంశంగా చోటు చేసుకుంది.



## కాలినడక ప్రదేశాలు ఆక్రమణలు కాకుండా అధికారులు చూడాలి



**నిజాంపేట్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్–59, స్పెషల్ శానిటేషన్ లో భాగంగా కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ ఐఏఎస్ సందీప్ కుమార్ జా దుండిగల్ సర్కిల్ పరిధిలోని స్పెషల్ శానిటేషన్ కార్యక్రమాలను శనివారం పర్యవేక్షించినారు, ఉదయాన్నే ప్రధాన రోడ్స్, చౌరస్తాలు, జంక్షన్ పాయింట్స్ అన్ని, శుభ్రపరచాలని సూచించినారు, బహదూర్ పల్లి చౌరస్తా నుండి దూలపల్లి చివరి వరకు పరిశీలించినారు, రోడ్డు ఇరువైపులా ఉన్న ఎవరైనా కాలినడక ప్రాంతాలను ఆక్రమణలు గురి కాకుండా చూడాలని అధికారులను ఆదేశించినారు, చెత్తను ఎవరు బయట వేయకూడదని, చెత్తను మీ ఇంటి వద్దనే తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి మీ ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలుకు అందించాలని సూచించినారు, అలా పడవేసిన వారిపైన జరిమానా విధిస్తామని తెలిపారు, అదేవిధంగా రోడ్డుకు ఇరువైపులా చెట్ల పొదలు పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రపరచాలని, గార్బేజ్ వనరబుల్ పాయింట్స్(జీవీపీ) గుర్తించి తొలగించాలని, సూచించినారు, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంలో ఉన్నందున , వ్యాపార సంస్థలు, హోటల్స్, షాపులు, ఎవరు సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడవద్దని సూచించినారు, ఈ కార్యక్రమంలో దుండిగల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ .వెంకటేశ్వర నాయక్ , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిఈఈ అన్వేష్ రెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏఈఈ అశోక్ కుమార్, ఏసిపి శ్రీనివాస్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఎస్ఎఫ్ఏలు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## హయత్ నగర్ యువ నాయకత్వానికి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి గుర్తింపు!



**హయత్ నగర్, (జనంసాక్షి):** నిజామాబాద్ వేదికగా విజయవంతంగా ముగిసిన ఏఐఎస్ఎఫ్ 4వ తెలంగాణ రాష్ట్ర మహాసభ లలో హయత్ నగర్ కు చెందిన యువ నాయకులు సామిడి వంశి వర్ధన్ రెడ్డి, బొంగు అరుణ్ కుమార్ గౌడ్‌లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికవ్వడం మనకందరికీ ఎంతో గర్వకా రణం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి లోకం ఎదుర్కొంటున్న సమస్యలపై, రాజీలేని పోరాటాలు చేస్తూ, రాష్ట్ర స్థాయిలో తమ గొంతుకను మరింత బలంగా వినిపిస్తామని వారు అన్నారు. పదవులు అనగానే పెత్తనం అనుకునే ఈ రోజులలో "పదవి అంటే ప్రశ్నించే బాధ్యత " అని నమ్మే మేము రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించడం ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. మా నాయకత్వంలో విద్యార్థి ఉద్యమాలు మరింత బలోపేతం చేస్తామని, హయత్‌నగర్ కీర్తిని రాష్ట్ర స్థాయిలో ఎగురవేస్తామని తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యారంగానికి పెద్దపీట

### జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లోతుకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలోని గుబ్బడి తండా ప్రాథమిక పాఠశాలకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ. 4 లక్షల వ్యయంతో మంజూరైన ప్రహరీ గోడ నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ శాంతి బాయి, ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్ తో కలిసి రాజేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నక్షత్ర, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్ రాములు గౌడ్, జయకృష్ణ, నర్సింహా నాయుడు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు

### రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

**ముషీరాబాద్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** ఆరోగ్యం ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ముషీరాబాద్ నియోజకవర్గం భాగలింగంపల్లి లంబాడి తండా బస్తీలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ విధంగా నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఉచిత వైద్య పరీక్షలు, నిపుణుల సలహాలతో వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులపై జాగ్రత్తలు అవసరమని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, శిబిరాల్లో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, మాజీ కార్పొరేటర్ రవి చారి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చాతిరి పార్థసారథి, డివిజన్ అధ్యక్షుడు గడ్డం సతీష్, రమేష్ రామ్ , బిజెపి నాయకులు జైపాల్ రెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పల్ నల్ల చెరువు పునరుద్ధరణ పనులు చకచకా సాగుతున్నాయి



**ఉప్పల్ ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. చెరువును తిరిగి తన అసలు నిల్వ సామర్థ్యానికి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పలు దశల్లో పనులు చేపట్టారు. చెరువులో పేరుకుపోయిన మట్టి తొలగింపు (డిసిల్టింగ్), చెత్త మరియు ఘన వ్యర్థాల నిర్మూలన, ఇన్‌లెట్--అవుట్‌లెట్ మార్గాల శుభ్రపరిచే కార్యక్రమాలు, చెరువు బండలను బలపరచడం వంటి కీలక చర్యలు ప్రస్తుతం అమలులో ఉన్నాయి. భారీ యంత్రాలతో మట్టి తొలగింపు పనులు జరుగుతుండగా, చెరువు పరిసర ప్రాంతాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారు. పునరుద్ధరించిన చెరువు వర్షాకాలంలో వరదనీటిని సమర్థంగా నిల్వ చేయగలదని అధికారులు తెలిపారు. దీని వల్ల భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు, స్థానిక జీవవ్యవస్థకు కూడా మేలు కలగనుంది. ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో వరద ముప్పును తగ్గించడంలో ఈ పనులు కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్థానిక ప్రజలు కూడా ఈ చర్యలను స్వాగతిస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన చెరువు ఇప్పుడు మళ్లీ పునర్జన్మ పొందుతున్నదని వారు అంటున్నారు. పనులు పూర్తయ్యే సరికి ఉప్పల్ ప్రాంతానికి ఈ చెరువు మరోసారి జీవనాధారంగా మారనుంది.

## ప్రయాణ సమయంలో నోటి పరిశుభ్రత ముఖ్యం

### పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా

**ఖైరతాబాద్, (జనంసాక్షి) :** ప్రజలు తమ ప్రయాణ సమయంలో నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం ఎంతో ముఖ్యం అని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా (ఎండి ఎస్, పీహెచ్డీ) శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. ఆమె మాట్లాడుతూ 40 శాతం కంటే ఎక్కువ మంది ప్రయాణంలో రోజుకు కనీసం ఒక్కసారైనా పళ్ళు తోముకోవడం మానేస్తారని తెలిపారు. ఇది విమానాలలో నిర్జలీకరణం లాలాజల ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుందని తెలిపారు. తద్వారా నోటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుం దని పరిశోధనలో తేలినట్లు చెప్పారు. ఐడిఎ గుర్తింపుతో పుదీనా, లవంగం, కర్పూరం వంటి ఆయుర్వేద మూలికలు గల డాబార్ రెడ్ టూత్ పేస్ట్ వాడటం వల్ల ఈ మార్పులను ఎదుర్కోవడం లో ప్రభావవంతంగా ఉంటాయని తెలిపారు. ఎంత అలసిపోయినా రాత్రి పూట బ్రష్ చేయడం మరు వద్దని సూచించారు.

## మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ డైరీ అవిష్కరించిన కొత్త కిషోర్ గౌడ్

**బోడుప్పల్ (జనంసాక్షి) :** మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 డైరీని మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కారదర్శి కొత్త కిషోర్ గౌడ్ ఆయన కార్యాలయంలో ఘనంగా అవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారం లో జర్నలిస్టుల పాత్రమరువలేనిదని,నేడు సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందన్నారు.ప్రభుత్వాలకు ప్రజలకు మద్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి ఇంకా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారీటి నాయకుడు అఫ్జల్, క్లబ్ అధ్యక్షులు చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వడ్డెమాన్ సుందర్, కోశాధికారి మరాటి మల్లేష్, సీనియర్ సభ్యులు ననుబోతు రాము యాదవ్, సంయుక్త కార్యదర్శి చిన్నం మధు, బైరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టి పడగొట్టేందుకు విఫల యత్నం

**పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ సిబ్బంది**

**సికింద్రాబాద (జనంసాక్షి):** న్యూ బోయిన్పల్లి అంజయ్య నగర్‌లో విద్యుత్ సరఫరా చేసే స్తంభాన్ని వాహనంతో ఢీకొట్టి తొలగించే ప్రయత్నం చేసిన వ్యక్తి పై అధికారులు పిర్యాదు చేసినట్లు తెలిసింది. తన స్వలాభం, ఇంటి నిర్మాణం కోసం, మాత్రమే కావాలని విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టించినట్లు పలువురు వాపోతున్నారు. న్యూ బోయినపల్లి అంజయ్య నగర్ లోని ఓ ఇంటిముందు విద్యుత్ శాఖ అధికారులు స్తంభాన్ని ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. కాగా గత నెల ఈ స్తంభాన్ని ఓ భారీ వాహనంతో ఢీ కొట్టించి, పడగొట్టే ప్రయత్నం చేశారు. ఇదంతా ఇంటి ఎదురుగా ఉన్న ఓ సీసీ కెమెరాలో రికార్డు అయింది. ఇదిలా ఉంటే స్వయంగా విద్యుత్ శాఖ అధికారులే సంఘటన స్థలాన్ని పరిశీలించి అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. మరోవైపు అదే స్థలంలో తిరిగి విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేస్తామని ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు ఎటువంటి పనుల్లో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉంటే టౌన్ ప్లానింగ్ అధికారులు సైతం ఇప్పటివరకు నోరు మెదపక పోవడం వెనకాలో ఉన్న ఆంతర్యం ఏంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. సదరు వ్యక్తికి అధికారులు అండదండలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అంతేకాదు స్థానిక ప్రజా ప్రతినిధి అండదండలతోనే సదరు వ్యక్తి ఇంత పెద్ద ఉదంతానికి శ్రీకారం చుట్టినట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక బలంగా ఢీ కొట్టిన ఆ స్తంభం పడిపోయేందుకు సిద్ధంగా ఉంది. అదే స్థలంలో తిరిగి స్తంభాన్ని ఏర్పాటు చేస్తారా లేక వేరే ప్రాంతానికి మారుస్తారా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. సుమారు 20 రోజులు గడిచినప్పటికీ ఈ స్తంభాన్ని ఎందుకు తొలిగించడం లేదు కొత్త స్తంభాన్ని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. స్తంభాన్ని బలంగా ఢీకొట్టిన ఆ సదరు వ్యక్తిపై చట్టపంమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కేవలం తన స్వలాభం తన ఇంటి కోసమే ఇలా స్తంభాన్ని ఢీ కొట్టిం చినట్లు



స్థానికులు తెలిపారు. ఇలాంటి వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తారా లేదంటే దాసోహం అయిపోతారా అన్నది తేలాల్సి ఉంది.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డీసీపీ రక్షితా కృష్ణమూర్తి...**
**వారసిగూడలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు..**

**సికింద్రాబాద్(జనంసాక్షి):** రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి సూచించారు. సామాన్య ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసే లక్ష్యంతో, సికింద్రా బాద్ జోన్ పోలీస్ విభాగం శనివారం వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జామియా ఉస్మానియా వద్ద గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం మొబైల్ గేమింగ్, సోషల్ మీడియ ద్వారా జరుగుతున్నసైబర్ మోసాలకుచాలామంది బలవు తు న్నారని అన్నారు. మనం మొబై ల్ ఫోన్స్‌లో క్యాండీ (క్రష్) వంటి ఆటలు ఆడుతున్నప్పుడు, ఒక లెవల్ నుండి మ రో లెవల్ కి వెళ్ళినప్పుడు 'ఫ్రీ గిఫ్ట్' ఆఫర్లు వస్తుంటాయి. గిఫ్ట్స్ అంటే ఇష్టంతో మనం ఆలోచించకుండా వాటిని క్లిక్ చేస్తాము. అవి మనల్ని ప్రమాదకరమైన పేజీ లకు తీసుకెళ్లి, అనధికారిక యాప్‌లను డౌన్‌లోడ్ చేసేలా ప్రో త్స హిస్తాయని ఆమె హెచ్చ రిం చారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ వ్యక్తిగత ఓటీపీని ఎవరికీ షేర్ చేయకూడ దన్నా రు. క్రెడిట్ కార్డ్ పరిమి తి పెంచుతామని వచ్చే బ్యాంక్ ఆఫర్ల పట్ల అప్రమ త్తం గాఉండాలన్నారు. ఏవైనా ఆర్థిక పరమైన సందేహాలు




ఉంటే నేరుగా మీ బ్యాంక్ శాఖకు వెళ్లి మేనేజర్‌ని సంప్రదించడం సురక్షితమన్నారు. అన ధికారిక యాప్ లను డౌన్ లోడ్ చేయడంవల్లమీవ్యక్తిగత సమాచారం దొంగిలించబడే ప్రమాదం ఉందని,సైబర్ భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, వారాసి గూడ ఇన్‌స్పెక్టర్ రవీందర్ గౌడ్, సెక్టర్ ఎస్సై రామచం ద్రారెడ్డి, సికిం ద్రాబాద్ జోన్ మహిళా ఎస్సై మేఘన, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21 (జనంసాక్షి):** వ్యవసాయ శాఖ కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాజేంద్రనగర్‌లోని నార్మ్ సంస్థకు పర్యటించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ ప్రాంతానికి చెందిన బీజేపీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ తో పాటు, వై. శ్రీధర్, మల్లారెడ్డి, కొమురయ్య, మల్లేష్ యాదవ్, హరికిషన్, సోల్కర్ రెడ్డి, వనితా రెడ్డి, షాబాద్ విజయ్, సందీప్ ముదిరాజ్, రాచూరి రాజశేఖర్, బండారి బాలకృష్ణ, రాజశేఖర్ రెడ్డి, కవిత, గౌరీదేవి, కిట్టు, వేణుగోపాల్, రాజు, మణికంఠ, ఉపేందర్ రెడ్డి, విజయ్ యాదవ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఏపీ పీసీసీ చీఫ్ వైయస్ షర్మిలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే యాదయ్య

**చేవెళ్ల,(జనంసాక్షి):** వికారాబాద్‌లో ఏపీ తెలంగాణ డిసిసి శిక్షణ కార్యక్రమానికి వెళ్తున్న వైయస్ షర్మిలకు చేవెళ్లలో ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపాలిటీ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు బండారి ఆగి రెడ్డి ఆమెకు స్వాగతం పలికారు. చేవెళ్ల కేంద్రంలో ఉన్న దివంగత నేత వైయస్సార్ విగ్రహానికి వైయస్ షర్మిల, ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేరుగా చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం చేరుకొని ఎమ్మెల్యే యాదయ్య తో కలిసి టీ తాగారు. అనంతరం ఎమ్మెల్యే కాలే యాదయ్య, చైర్మన్ సమతవెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారి శైలజా ఆగి రెడ్డిలు వైయస్ షర్మిలను శాలువాతో సత్కరించి పూలమాలలు బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, పడాల ప్రభాకర్, గుండాల రాములు, పడాల రాములు, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మల్గారి కార్తీక్ రెడ్డి, అంజి రెడ్డి తదితరులు ఉన్నారు.



## ప్రోత్సాహం ఉంటే ఉత్తమ ఫలితాలు

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి..
- ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరాం రెడ్డి



**షాబాద్, ఫిబ్రవరి 21(జనంసాక్షి):** విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తే ఉత్తమ ఫలితాలు అవలీలగా సాధిస్తారని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరాం రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సర్దార్ నగర్, మన్మరి, తాళ్లపల్లి, పోతుగల్, షాబాద్, హైతాబాద్ మోడల్ కళాశాల, సోషల్ వెల్ఫేర్ కళాశాల, షాబాద్ కేజీ బీవీ, ధ్యానహిత మోడల్ స్కూల్, హోలీ స్పిరిట్, నవజీవన్, శ్రీ చైతన్య స్కూల్ లలో 1200 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్టు లను గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తో కలిసి ఏఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ ఎలుగంటి అభిరాం రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తే వారు విజయాలు సాధించడంలో వెనుకంజ వేయరు అని అన్నారు. ఏఎంఆర్ ట్రస్ట్ అన్ని వేళలో విద్యార్థులను వెన్ను తట్టి నడిపిస్తుందని అన్నారు. 10వ తరగతికి గాను మండలంలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులతో అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు గుండాల అశోక్, ప్రభాకర్ రెడ్డి, యాదయ్య, మహేందర్ గౌడ్, రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమ్మరి చెన్నయ్య, నాయకులు సుభాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రఫిక్, సూర్య, శ్రీనివాస్, నరేందర్, శేఖర్, అశ్విని, గౌరీ శంకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

### ఫీల్డ్ అసిస్టెంట్లకు పెనాల్టీలు




**పెద్దేముల్ (జనంసాక్షి) :** పెద్దేముల్ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రూ. మండలంలో జరిగిన వివిధ పనులపై ఇంటింటికి తిరిగి డబ్బులు అన్యాయమా కాదా అని సామాజిక తనిఖీ బృందం పరిశీలించరు. పలు అంశాలపై ఆడిట్ అధికారులు తనిఖీ నివేదికలను అధికారులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఏపీ డి సరళా దేవి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు, టీఏలు సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, పలు గ్రామాల్లో రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకపోవడం గమనించామని తెలిపారు. తనిఖీల్లో నిర్లక్ష్యం చేసిన కార్యదర్శులకు జరిమానాలు విధించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీలు కలిపి రూ 18,000 పెనాల్టీ విధించగా, రికార్డుల ఆధారం గా రూ. 2,50,852 పెనాల్టీ రికవరీకి ఆదేశించారు. ఈ కార్యక్రమ ంలో పాల్గొన్నవారు. అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి భార్గవి. అంబుడ్స్ మెన్ రాము లు. అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి భార్గవి. ఇన్చార్జ్ ఎంపీడీవో రతన్ సింగ్ . సోషల్ ఆడిట్ సిబ్బంది అమృత ఏపీఓ నర్సింలు. ఏఈ. వినోద్ కుమార్, ఈసీ కృష్ణ మల్లేశం వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నేడు చేవెళ్ల పట్టణంలో విద్యుత్

### సరఫారకు అంతరాయం

**చేవెళ్ల, (జనంసాక్షి)** చేవెళ్ల పట్టణ కేంద్రంలోని నేడు విద్యుత్ సబ్ స్టేషన్లో మర మ్మత్తుల కారణంగా ఉదయం 10 గం. నుంచి మధ్యాహ్నం 2 గం. వరకు విద్యుత్ సరఫారలో అంతరాయం ఉంటుందని చేవెళ్ల మండల విద్యుత్ ఏఈ రాజేందర్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలో లైన్ షిఫ్టింగ్ ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతారం ఉంటుందన్నారు. ప్రజలు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

## మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఊరెళ్ల ఎంపీపీఎస్ విద్యార్థుల ప్రతిభ



**చేవెళ్ల, (జనంసాక్షి)** వెల్‌స్పన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీల్లో ఊరెళ్ల ఎంపీపీఎస్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి మొదటి బహుమతి సాధించారు. శనివారం విజేతలకు ప్రశంసా పత్రాలు, షీల్డ్‌లు అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు కె.యాదగిరి, ఉపాధ్యాయులు కె.శేఖర్, ఎస్.వెంకటేశం, పి.ప్రవీణ్, పి.సునిత విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అఖిల, ప్రసన్నలక్ష్మి, దీక్షిత, హర్షిత, వైశాలి, నవదీప్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిపై హెచ్ .సి.యు బృందం ఆరా

### లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి పథకం అమలు తీరుపై నివేదిక



**బొంరాస్ పేట, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం బొంరాస్ పేట మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ రవికుమార్ బృందం శనివారం పరిశీలించారు. అనంతరం లబ్ధిదారుల తో నేరుగా మాట్లాడి ప్రభుత్వం అందజేస్తున్న పథకం ద్వారా నేరుగా లబ్ధిదారులకు డబ్బులు చేరుతున్నాయా లేదా అని ఆరా తీశారు. పథకం అమలుతీరు బాగుందా అని పలు ప్రశ్నలు వేసి ఏవైనా మార్పులు చేయాలని ఉంటే సలహాలు సూచనలు అందించాలని లబ్ధిదారుల నుండి వివరాలు సేకరించి నివేదిక తయారు చేశారు. వారి వెంట ఎంపీడీవో వెంకన్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి బసంత్ రెడ్డి పాల్గొన్నారు.

## 1972 లావని పట్టాలు ఇచ్చిన వారికే నష్టపరిహారం ఇవ్వాలి

**లావని పట్టాలను ఫోర్జరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**

**మహేశ్వరం, (జనంసాక్షి):** కందుకూరు మండలం తిమ్మాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నంబర్ 162,38 లలో లావని పట్టాలు ఇచ్చిన వ్యక్తులకే నష్టపరిహారం ఇవ్వాలని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన దళితులు పేర్కొన్నారు. శనివారం కందుకూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా తిమ్మాపూర్ గ్రామ దళితులు మాట్లాడుతూ...తిమ్మాపూర్ గ్రామం లోని సర్వే నంబర్ 162,38 లలో భూమి లేని దళిత నిరుపేదలకు 1972 సంవత్సరంలో లావని పట్టాలు ఇచ్చారన్నారు. దళితులకు ఇచ్చిన భూమిలో ఎటువంటి నీటి సదుపాయం కూడా లేదన్నారు. ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమంగా పట్టా పాసు పుస్తకాలను వేరే వ్యక్తులకు ఇచ్చారన్నారు. అక్రమార్కులతో రెవిన్యూ అధికారులు కుమ్మక్కు అయ్యారన్నారు. 1972,1980,1990 ఆర్వోఆర్ రికార్డును తనిఖీ చేసిన తర్వాతనే భూమికి నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గ్రామానికి దళితులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## కోకాపేటలో జోయ్ అలుకాస్ షోరూమ్ ప్రారంభం



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** నార్సింగ్ సర్కిల్ పరిధిలోని కోకాపేటలో జోయ్ అలుకాస్ నగల షోరూమ్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ హాజరై షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుకాస్ వినియోగదారుల కోసం నగలపై 40 శాతం మజూరి చార్జీలు తగ్గిస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, పీసీసీ ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ క్యాతం ప్రసన్న అశోక్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంజన్ కుమార్ గౌడ్, కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్ రావు, బిక్షపతి యాదవ్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**చేవెళ్ల, ఫిబ్రవరి 21 (జనంసాక్షి)** చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సర్పంచ్ జుట్టు రామస్వామి సూచించారు. శనివారం పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మెనూ ప్రకారం భోజనం అందించాలని పాటశాల ఉపాధ్యాయులకు, సంబంధితులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్ బాబు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## మైలార్ దేవ్‌పల్లి డివిజన్‌లో డైనేజీ సమస్యపై ఆందోళన



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** రాజేంద్రనగర్ జోన్‌లోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఉన్న అప్కో కాలనీలో గత 15 రోజులుగా డైనేజీ సమస్య కొనసాగుతోంది. శివరేజ్ పైపుల మరమ్మత్తుల తర్వాత రోడ్డుపై పేరుకుపోయిన మురుగు వ్యర్థాలను అధికారులు తొలగించకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గాజుల నరేష్ యాదవ్ కాలనీలో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. రోడ్డుపై పేరుకుపోయిన చెత్త, దుర్వాసన కారణంగా చిన్నపిల్లలు, కాలనీ వాసులు మలేరియా, డెంగ్యూ వంటి అంటురోగాలకు గురవుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శివరేజ్ బోర్డు అధికారుల తీరుపై మండి పడ్డారు. తక్షణ చర్యలు తీసుకోకపోతే కాలనీ వాసులతో కలిసి జలమండలి కార్యాల యం ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కాలనీ ప్రజలు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనలో కాలుష్యం గణనీయం

## దోమల స్వైర విహారం - బిజెపి ఎద్దేవా




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీలేదని, పెద్ద ఎత్తున భూకబ్జాలు, గణనీయమైన కాలుష్యానికితోడు విచ్చలవిడిగా దోమల స్వైర విహారం రాజ్యమేలుతున్నాయని భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దుయ్యబట్టారు. ఈ మేరకు చందానగర్ డివిజన్ బిజెపి నేత కసిరెడ్డి సింధు రఘునాథ్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎం రవి కుమార్ యాదవ్ తో కలిసి ఎంపి విశ్వేశ్వర్ రెడ్డి హాజరై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా గంగారం పెద్ద చెరువు అభివృద్ధి కోసం కోట్లు ఖర్చు చేశారని, సుందరీకరణ పేరుతో కోట్లు మింగి ప్రస్తుతం సుందరీకరణ పనులను ఆపివేయడం జరిగిందని వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. అందువల్ల కలుషిత నీరు, గుర్రపు డెక్క ఆకు ఇష్టానుసారంగా పెరిగి మొత్తం చెరువునే కమ్మేయడం జరిగిందని, దీంతో చుట్టుపక్కల దాదాపు 4 కిలోమీటర్ల 'రేడియస్' లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని వారు దుయ్యబట్టారు. చందానగర్, దీప్తిశ్రీనగర్ పరిసర ప్రాంతాల్లోని దాదాపు100 కాలనీలలో సాయంత్రం అయ్యిందంటే చాలు దోమలు విపరీతంగా ఇళ్లలోకి చొరబడి తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని, గతంలో ఇంత దుర్భర పరిస్థితులు ఎప్పుడూ లేవని, ఇది కాంగ్రెస్ పార్టీ కలిగితురాయిలలో ఒకటని వారు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఘన చరిత్రను ప్రజలకు మరింత ఘనంగా చాటడానికే గంగారం పెద్ద చెరువు పైభాగంలోని నాళావద్ద, పిజెఆర్ రోడ్డులో, నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గంగారం చెరువు విషయంలో నియంత్రణ లేకుండా వదిలేసిన మురుగునీరు మరియు నీటి మొక్కల (వాటర్ హైసింత్) కారణంగా దోమల పెంపక కేంద్రంగా మారిపోయిందని, పిల్లలు, వృద్ధులు, కుటుంబాలు నిరంతరం ఆరోగ్య ప్రమాదంలో జీవిస్తున్నారన్నారు. గంగారం పెద్ద చెరువు ప్రక్షాళన జరిగే వరకూ తాము విశ్రమించబోమని కాలనీల వారిగా, ప్రాంతాలవారీగా, డివిజన్ల వారిగా శేరిలింగంపల్లి ప్రజలంతా ఒక్కటై అవినీతి సర్కారు మీద ఉద్యమ శంఖారావం పూరించడానికి సంసిద్ధ పడాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు.

## అనుమానస్పందంగా మృతి చెందిన
# కృష్ణ కేసును ఛేదించిన చేవెళ్ల పోలీసులు

### భార్య ప్రియుడు రిమాండ్

**చేవెళ్ల, ఫిబ్రవరి 21 (జనంసాక్షి) :** అనుమానస్పందంగా మృతి చెందిన కృష్ణ కేసును చేవెళ్ల పోలీసులు చేదించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య, ప్రియుడు కలిసి నిద్రిస్తున్న భర్తను శ్వాస ఆడకుండా దిండు పెట్టి ఎదపై దూకి హత్య చేసినట్లు విచారణలో తెలింది. సీఐ భూపాల్డీధర్ తెలిపిన వివరాల ప్రకారం... శంకర్పల్లి మండలం పర్వేద గ్రామానికి చెందిన నారగూడం కృష(35) జీడిమెట్లకు చెందిన రాజేశ్వరిని ప్రేమించి 2018 పెళ్లి చెసుకున్నారు. చేవెళ్లలోని చంద్రారెడ్డినగర్ లో అద్దె ఇంట్లో ఉంటూ ఇద్దరు కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన ప్రియుడు శరత్ చేవెళ్లలోని గణేష్ నగర్ కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. రాజశ్వేరికి ఆరు నెలల క్రితం శరత్ ఇన్స్టాగ్రామ్ లో పరిచయం ఏర్పడింది. ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఏర్పడింది. అప్పటి నుంచి భార్య భర్తల మధ్య గొడవలు ఏర్పడ్డాయి. దీంతో కొద్ది రోజులు శరత్ ను దూరం పెట్టింది. నీ భర్త రోజు మద్యం సేవించి వస్తాడు.. నిన్ను సరిగ్గా చూసుకోవడం లేదు నేను నిన్ను బాగా చూసుకుంటా అని ప్రియుడు నమ్మించాడు. ఇద్దరు కలిసి ఉండాలంటే అతడిని అడ్డు తొలగించుకోవాలని నిశ్చయించుకున్నారు. గురువారం రాత్రి మద్యం సేవించి వచ్చిన భర్తతో భార్య గొడవ పడింది. అనంతరం నిద్ర పోయాక ప్రియుడికి ఫోన్ చేసి రప్పించింది. ప్రియుడుతో కలిసి కాళ్లు చేతులు కట్టి మొఖం పై దిండు పెట్టి శ్వాస అడకుండా చేయడంతో పాటు ఎదపై దూకాడు. మృతి చెందాడని నిర్ధారణ చేసుకున్న తర్వాత అతడు తెల్లవారు జామున వరకు అక్కడే ఉండి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం భర్త పలకడం లేదని ఆటోను రప్పించుకొని పట్నం మహేందర్ రెడ్డి వైద్యకళాశాలకు తీసుకెళ్లింది. అక్కడ వైద్యులు పరీక్షించి మృతి చెందాడని చెప్పడంతో మళ్లీ అదే ఆటోలో ఇంటికి తీసుకవచ్చి ఆమె తమ్ముడికి ఫోన్ చేసి చెప్పింది. అతడు కృష్ణ తల్లి అంజమ్మకి ఫోన్ చేసి చెప్పడంలో ఆమె వచ్చి చూసి భార్య పైనే అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకొని డిటెక్టివ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, ఎస్సై తేజశ్రీలు విచారించి భార్యను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా చేయగా అసలు విషయం బయటపడింది. ప్రియుడిని కూడా అదుపులోకి తీసుకొని ఇద్దరిని శనివారం రిమాండ్ తరలించినట్లు సీఐ తెలిపారు.

# పులు మామిడిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### గ్రామస్తులకు ఆరోగ్య సేవలు అందించిన ఈషా హాస్పిటల్
### సర్పంచ్ దాన నర్సింహులు ప్రారంభం.. 65 మందికి పరీక్షలు, మందులు

**నవాబుపేట్, ఫిబ్రవరి 21:** నవాబుపేట్ మండలంలోని పులు మామిడి గ్రామంలో ఈషా హాస్పిటల్ (వికారాబాద్) ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాన నర్సింహులు శనివారం ఉదయం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దీపిక ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగింది.

శిబిరంలో ఆర్థోపెడిక్, పల్మనాలజీ, పీడియాట్రిక్స్, యూరాలజీ, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఈఎన్టీ, జనరల్ సర్జరీ వంటి విభాగాల్లో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్ టెస్టులతో పాటు తగిన మందులు ఉచితంగా అందించారు. ఆరోగ్యశ్రీ పథకం, క్యాష్లెస్ హెల్త్ ఇన్సూరెన్స్, ప్రభుత్వ ఉద్యోగుల రీయింబర్స్మెంట్ స్కీమ్ వంటి సేవల గురించి సమాచారం అందించారు.

ఈషా హాస్పిటల్ వైద్య బృందం డాక్టర్ దీపిక, డాక్టర్ విక్రమ్, ఆసుపత్రి మేనేజర్ నగేష్, మార్కెటింగ్ సిబ్బంది రాజ్ కుమార్, శివకుమార్, ఎండి షేర్బదిన్, హరీష్, అశోక్, స్టాఫ్ నర్సులు శివనీల, అనుష, నిఖిత తదితరులు పాల్గొని 65 మంది గ్రామస్తులకు వైద్య సేవలు అందించారు. అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు నిపుణుల సలహాలు, సూచనలు, మందులు పొందారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుర్జికింది నాగిరెడ్డి, నవాబుపేట్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, మాజీ ఉపసర్పంచ్ ఊరెళ్ల సుధాకర్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, కార్యదర్శి నితిన్ కుమార్, గ్రామ యువజన నాయకులు నాగేష్, అనిల్, శ్రీనివాస్, మల్లేష్, అమీర్, బుచ్చిరెడ్డి, గోపాల్ రెడ్డి, వార్డ్ మెంబర్ హరి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, పద్మజ, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు ఈ సేవలను బాగా ఆదరించారు.



# లాల్ పహాడ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### టిఫర్ స్కూటీ డీ. స్పాట్లో వ్యక్తి మృతి

**జిల్లేడు చౌదరిగూడ (జనం సాక్షి) :** మండల పరిధిలో లాల్ పహాడ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఎండి చాన్ పాషా (40) తల్లిని స్కూటీ పైన ఎక్కించుకొని లాల్ పాడులో దింపేసి తిరిగి రాపోల్ వెళుతున్న కొద్ది దూరంలోనే వెనకాల నుంచి ట్రక్కు కొట్టేసింది. తను అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. తనది పరిగి మండలంలోని రాపోల్ గ్రామ మని తెలిపారు. జిల్లేడు చౌదరి గూడా ట్టణ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు: యాలాల ఎస్సై విఠల్ రెడ్డి




**యాలాల ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** మండల పరిదిలోని అగ్గనూరు గ్రామం నుండి అక్రమం గా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం నమ్మదగిన సమాచారం ప్రకారం అగ్గనూరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు యాలాల పోలీసులు వెళ్లి అక్రమంగా అనుమతులు లేకుండా తరలిస్తున్న టీ. ఎస్. 34 ఏ 8370, టీ. ఎస్. 34 జి. 3974, టీ. ఎస్. 34 డి 0510 నంబర్లు గల మూడు ట్రాక్టర్లను అనుమతులు లేవని యాలాల పోలీసు స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేయడం జరిగిందని యాలాల ఎస్సై విఠల్ రెడ్డి తెలిపారు. ఎవరైనా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని యాలాల ఎస్సై తెలిపారు.

# గురుకుల మోడల్ ఎగ్జామ్ నిర్వహించిన నవీన ఆదర్శ స్కూల్ యాజమాన్యం



**కొడంగల్ (జనం సాక్షి);** కొడంగల్ స్థానిక నవీన ఆదర్శ హైస్కూల్ లో 45 రోజుల గురుకుల కోచింగ్ నాలుగో తరగతి, ఐదవ తరగతి, ఆరో తరగతి, ఏడో తరగతి, విద్యార్థులకు ప్రతిరోజు గురుకుల మోడల్ స్కూల్ పోటీపరీక్షలపై ప్రతిరోజు కోచింగ్ ఇస్తూ వివిధ రకాల మోడల్ పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి విద్యార్థి పై శ్రద్ధతో ప్రతి విద్యార్థిలను ప్రతిభావంతులుగా తయారు చేస్తున్నారు అని తెలిపారు. ఈరోజు విద్యార్థులకు గురుకుల మోడల్ ఎగ్జామ్ నిర్వహించారు రేపు నిర్వహించే గురుకుల ఫైనల్ ఎగ్జామ్ కోసం స్కూల్ ఫౌండర్ డి.వెంకటయ్య, ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్. వైస్ ప్రిన్సిపాల్ సంతోష ఉపాధ్యాయ బృందం. విద్యార్థులకు మంచి మార్కులు తీసుకొస్తారని ఆశించారు మరియు అభినందనలు తెలియజేశారు.

# న్యాయ విద్యపై అవగాహన

- విద్యార్థులు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ప్రిన్సిపాల్ డాక్టర్.బి. శ్రీనివాస్ రెడ్డి



**కొడంగల్ ,ఫిబ్రవరి 21 (జనం సాక్షి):** ప్రభుత్వ డీగ్రీ కళాశాల కోడంగల్ లో కళాశాల ఎన్. ఎస్. ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో, ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన, మండల న్యాయ సేవాధికార సంస్థ, కొడంగల్ సౌజన్యం తో విద్యార్థులకు న్యాయ విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి కొడంగల్ మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టుకు చెందిన సి. సునీత మరియు జెస్సికా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ర్యాగింగ్, గృహహింస, వరకట్న దురాచారం, కుల వైషమ్యాలు, కిడ్నాప్, మానవ అక్రమ రవాణా, వంటి సందర్భాల్లో అనుసరించాల్సిన విధానాలపై, ప్రథమ సమాచార నివేదిక (ఎఫ్. ఐ. ఆర్) నమోదు చేయడం, ఇతర సందర్భాల్లో ప్రభత్వం అందించే ఉచిత న్యాయ సేవల్ని, లోక్ అదాలత్ సేవల్ని పొందే విధానాన్ని గూర్చి వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల ర్యాగింగ్ రహితమని, విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, టి. రాంబాబు, డా. ఆర్. శ్రీనివాస్, డా. ఇ. సోమ్లా, డా కె. రమేశ్ బాబు, కె. అన్నపూర్ణ, ఇతర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబం నుంచి కౌన్సిలర్‌గా...

## పోలీస్ బాలకృష్ణారెడ్డి ప్రయాణం



- బర్లు సాకి ఇంటింటికి పాలమ్మిన రైతు కొడుకు
- 9 బోరు బావులు తవ్వించి వార్డు అభివృద్ధికి కృషి
- వార్డు ప్రజల ఆశీస్సులతో ఘన విజయం



**తాండూరు, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** రైతు కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి, కష్టాలను జయించి 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్‌గా ఎదిగిన పోలీస్ బాలకృష్ణారెడ్డి తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. తాండూరు పట్టణం మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో నివసిస్తున్న ఆయన చిన్ననాటి నుంచి తండ్రికి చేతోడుగా పొలం పనులు చేస్తూ, బర్లు సాకి ఇంటింటికి తిరిగి పాలు అమ్మారు. 'డాక్టర్ కొడుకు డాక్టర్ అవుతాడు, రైతు కొడుకు రైతుగానే ఉంటాడు' అనే సామెతను జయించి రాజకీయ రంగంలోకి అడుగుపెట్టినట్లు బాలకృష్ణారెడ్డి తెలిపారు. తన మేనమామలు జనార్దన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డిల అండదండలతో రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఆర్‌బీఓఎల్ సీఈవో శ్రీనివాస్ రెడ్డిల సహకారంతో మున్సిపల్ ఎన్నికల్లో 24వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, వార్డు ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించారు.

కౌన్సిలర్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారంలో లేనప్పుడే వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేశానని చెప్పారు. వార్డు ప్రజల శ్రేయస్సు కోసం 9 బోరు బావులు తవ్వించి, రోడ్లు వేయించి, డ్రైనేజీ, వీధి దీపాలు, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. వార్డులో నెలకొన్న సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని, ప్రజలు సమస్యలను తీసుకొస్తే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. 24వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతామని, ఆదరించి ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



### ప్రైవేట్ పాఠశాలల సామాజిక

# బాధ్యత అభినందనీయం

- జగద్గిరిగుట్టలో మెగా ఉచిత వైద్య శిబిరం
- 300 మందికి పరీక్షలు, 350 విద్యార్థులకు దంత పరీక్షలు
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభినందనలు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 21: ప్రైవేట్ పాఠశాలలు విద్యతో పాటు ఉచిత వైద్య శిబిరాలు లాంటి సామాజిక కార్యక్రమాలను చేపట్టడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాలలో మల్లారెడ్డి హాస్పిటల్స్ డాక్టర్ల బృందం, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ నిరుపేదలు అధికంగా నివసించే జగద్గిరిగుట్ట వంటి ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అవసరమని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరాన్ని నిర్వహించిన సంస్కృతి పాఠశాల యాజమాన్యం, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య బృందం, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. సంస్కృతి పాఠశాల యాజమాన్యం, డాక్టర్ల బృందం, లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ శిబిరంలో దాదాపు 300 మందికి సాధారణ వైద్య పరీక్షలు, కంటి, దంత, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న 350 మంది విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారని వెల్లడించారు. కార్యక్రమంలో సంస్కృతి పాఠశాల కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజ్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి. ఆంజనేయులు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, వినోద్ జాదవ్, సిహెచ్ నరసింహులు, ఎస్సార్ భాష, మల్లారెడ్డి హాస్పిటల్ డాక్టర్ల బృందం తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో పురపాలక చైర్‌పర్సన్, కౌన్సిలర్‌లు

### ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిని కలిసిన పురపాలక నూతన పాలకవర్గం



**తాండూరు ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా తాండూర్ నూతన చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్ మరియు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ కలిశారు. ఈ సందర్భంగా తాండూర్ పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, డ్రైనేజ్ మరియు రోడ్ల సమస్యల పరిష్కారం, తాగునీటి సరఫరా మెరుగుదల వంటి అంశాలపై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్ళారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నాయకత్వంలో తాండూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రిగా పూర్తిస్థాయి సహాకారం ఉంటుందని హామీ ఇచ్చారు.నూతన కౌన్సిలర్లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పరిపాలనతో ముందుకు సాగలని ముఖ్యమంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు,,చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి , పరిగి ఎమ్మెల్యే టి. రాంమెహన్ రెడ్డితో పాటు ఉన్నారు.



# మహిళల రక్షణకు షీ టీమ్స్ ఉక్కుపాదం

- ఒక వారంలో 192 డెకాయ్ ఆపరేషన్లు
- 54 మంది అసభ్య ప్రవర్తనపై చర్యలు
- 28 కుటుంబాలు తిరిగి కలిసిపోయాయి

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 21(జనంసాక్షి) :** మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన 'షీ టీమ్స్' విభాగం నగరవ్యాప్తంగా మంచి మన్ననలు అందుకుంటోంది. మాజీ ఐపీఎస్ అధికారిణి స్వాతి లక్రా ప్రోత్సాహంతో రూపుదిద్దుకున్న ఈ విభాగం పలు సంస్కరణలతో అంతకంతకూ బలపడుతూ ప్రస్తుతం సమన్విత స్థానానికి చేరుకుంది. మహిళల రక్షణకు పలు టోల్ ఫ్రీ నంబర్లు, నిఘా ఏర్పాటు చేసి ఈవ్ టీజింగ్, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతోంది. ఈ నెల 14 నుండి 20 వరకు షీ టీమ్స్ నేతృత్వంలో విస్తృత చర్యలు చేపట్టినట్లు మహిళా శిశు సంక్షేమ విభాగం డీసీపీ సృజన శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ వారంలో షీ టీమ్స్ బృందాలు 192 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 54 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 43 మందిపై కేసులు నమోదు చేస్తే, మిగిలిన వారికి కౌన్సెలింగ్ అందించారు. అలాగే వివిధ మాధ్యమాల ద్వారా మహిళల నుండి అందిన 13 ఫిర్యాదులను త్వరగా పరిష్కరించారు.

యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో రాత్రి సమయంలో నిర్వహించిన దాడుల్లో 14 మంది సెక్స్ వర్కర్లు, ముగ్గురు ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నారు. మూడు పీటా కేసుల్లో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి, నలుగురు బాధితులను రక్షించారు. సరైన అనుమతులు లేకుండా నడుపుతున్న ఒక స్పా



కేంద్రంపై కేసు నమోదు చేశారు.

భార్యాభర్తల మధ్య వివాదాలను పరిష్కరించే ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు, సీడీడబ్ల్యూ కేంద్రాల ద్వారా 28 కుటుంబాలు తిరిగి కలిసిపోయి సమస్యలను సద్దుకున్నాయి. సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సమన్వయంతో జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీలోని సివిఎమ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగినులకు 'ఉమెన్స్ డే సేఫ్టీ బూట్ క్యాంప్' నిర్వహించారు. సుమారు 50 మంది ఉద్యోగినులకు ఆత్మరక్షణ పద్ధతులు, పని ప్రదేశంలో భద్రత, వేధింపులను ఎదుర్కోవడంపై అవగాహన కల్పించారు.

సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన అవగాహన సదస్సుల ద్వారా మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, సైబర్ వేధింపులు, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సైబర్ మోసాలపై మొత్తం 3852 మందికి అవగాహన కల్పించారు. మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, సైబర్ మోసాల ఫిర్యాదులకు 1930 వంటి సేవలను వినియోగించుకోవాలని డీసీపీ సృజన పిలుపునిచ్చారు.